గురువారం
4.09.2026
శుక్రవారం
సెప్టెంబర్
2026

# తపస్వి - క్రీడా/సినిమా

తెలుగు దినపత్రిక

( టీ మీడియా అనుబంధం )

పేజీలు : 12
వెల : రూ. 6.00

www.tmedia.telugu
/tmedianews

## ట్టక్కిన జ్వరవ్



యూఎస్ ఓపెన్ మరో భారీ సంచలనం త్రుటలో తప్పింది. టోర్నీ టాప్ సీడ్, ఇటీవల ఫ్రెంచ్ ఓపెన్ ఛాంపియన్‌గా నిలిచిన జర్మనీ స్టార్ అలెగ్జాండర్ జురేవ్ తొలి రౌండ్‌లోనే అనామక ఆటగాడి చేతిలో ఓటమి అంచుల్లోంచి తేరుకోని గట్టెక్కాడు. సోమవారం జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్ మ్యాచ్‌లో ఇటలీకి చెందిన ప్రపంచ 89వ ర్యాంకర్ లోరెంజో సోనెగో.. జ్వరేవ్‌కు చుక్కలు చూపిట్టాడు. ధాదాపు ఐదు గంటల పాటు సాగిన ఈ పోరులో జురేవ్ 6-4, 3-6, 6-7(7/9), 7-5, 6-4తో అతి కష్టమ్మీద విజయం సాధించాడు.

## తుది పోరుకు తిలక్ సేన



ప్రతిష్టాత్మక దులీప్ ట్రోఫీలో హైదరాబాదీ తిలక్ పర్య కెప్టెన్సీలోని సౌత్ జోన్ ఫైనల్ చేరింది. బుధవారం ముగిసిన రెండో సెమీస్‌లో 7 వికెట్లు తేడాతో నార్త్‌జోన్‌ను ఓడించింది. ప్రత్యర్థి నిర్దేశించిన 182 పరుగుల లక్ష్య చేదనను ఆ జట్టు 43.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి చేదించింది. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీతో చెలరేగిన కెప్టెన్ తిలక్ (79 బంతుల్లో 8 ఫోర్లతో 51 నాటౌట్) అర్ధశతకానికి తోడు జగదీషన్ (43), రిక్కీ భుయ్ (42), సమరణ్ (32 నాటౌట్) రాణించాడు. ఆఫ్‌సైడ్‌లో చూడచక్కని షాట్లు ఆడిన తిలక్ స్పిన్నర్ల బౌలింగ్‌లో రివర్స్ స్వీప్, ప్యాడిల్ స్వీప్ షాట్లతో అలరించాడు. దులీప్ ట్రోఫీ ఫైనల్‌కు చేరడం సౌత్ జోన్‌కు ఇది 24వ సారి కావడం గమనార్హం. ఈనెల 6 నుంచి చెన్నై వేదికగా జరిగే ఫైనల్‌లో సౌత్ జోన్.. ఈస్ట్‌జోన్‌తో అమీతుమీ తేల్చుకోనుంది.

## భారత్‌లో మహిళల చాంపియన్స్ ట్రోఫీ



నిరుడు మహిళల ప్రపంచకప్‌కు ఆతిథ్యమిచ్చిన భారత్.. వచ్చే ఏడాది మరో మేజర్ టోర్నీని నిర్వహించనుంది. ఐసీసీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న మహిళల చాంపియన్స్ ట్రోఫీ తొలి ఎడిషన్ ఆతిథ్య హక్కులు భారత్‌కు దక్కాయి. వాస్తవానికి ఈ టోర్నీని శ్రీలంకలో జరగాల్సి ఉండగా ఆ దేశ క్రికెట్ బోర్డు పరిపాలనా వ్యవహారాల కారణంగా అక్కడనుంచి తరలించాడు. ఈ టోర్నీ నిర్వహణ కోసం బంగ్లాదేశ్, సౌతాఫ్రికా పోటీపడ్డా భారత్‌కే ఆతిథ్య హక్కులు దక్కాయి. ఫిబ్రవరి 14 నుంచి 28 మధ్య ముంబైలోని సీసీఐ, వడోదర వేదికలుగా ఈ టోర్నీ జరుగుతుంది. టీ20 ఫార్మాట్‌లో నిర్వహించబోయే ఈ టోర్నీలో ర్యాంకింగ్స్ ఆధారంగా టాప్-6లో ఉన్న (ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, భారత్, న్యూజిలాండ్, సౌతాఫ్రికా, శ్రీలంక) జట్లు తలపడతాయి.

## శ్రీలంక నుంచి భారత్‌కు మారిన మెగా టోర్నీ..




మహిళల క్రికెట్ చరిత్రలోనే తొలిసారి జరగనున్న ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్య హక్కులు భారత్‌కు డక్కాయి. రాజకీయ జోక్యం కారణంగా శ్రీలంక నుంచి ఈ హక్కులను రద్దు చేసిన ఐసీసీ, ఈ చారిత్రాత్మక టోర్నీ నిర్వహణను భారత్‌కు అప్పగించింది. 2027 ఫిబ్రవరిలో ఈ ధమాకా క్రికెట్ సమరం జరగనుంది.
ఐసీసీ నిబంధనల ప్రకారం ఏ దేశపు క్రికెట్ బోర్డులోనూ ప్రభుత్వ లేదా రాజకీయ జోక్యం ఉండకూడదు. ప్రస్తుతం శ్రీలంక క్రికెట్ బోర్డును అక్కడ ప్రభుత్వం నియమించిన తాత్కాలిక కమిటీ నిర్వహిస్తోంది. ఇది అంతర్జాతీయ క్రికెట్ మండలి నిబంధనలకు స్పష్టమైన ఉల్లంఘన కావడంతో లంక నుంచి ఆతిథ్య హక్కులను రద్దు చేస్తూ ఐసీసీ బుధవారం సంచలన ప్రకటన విడుదల చేసింది. బంగ్లాదేశ్, సౌతాఫ్రికా పోటీ పడినప్పటికీ అంతిమంగా ఆతిథ్య అవకాశాన్ని భారత్ క్రైవసం చేసుకుంది.

## 'రంభ ఊర్వశి మేనక' రిలీజ్..




టాలీవుడ్ నటుడు అల్లరి నరేష్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన కామెడీ ఎంటర్‌టైనర్ 'రంభ ఊర్వశి మేనక' ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ఈ సినిమా ఈ రోజు థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. కామెడీ కథలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన అల్లరి నరేష్.. ఈ సినిమాతో మరోసారి తన మార్క్ కామెడీని చూపించేందుకు సిద్ధమయ్యారు. వినోదం, కామెడీకి ప్రాధాన్యతనస్తూ తెరకెక్కిన ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఇప్పటికే విడుదలైన సినిమా ప్రచార చిత్రాలు, టీజర్, ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచాయి. ముఖ్యంగా అల్లరి నరేష్ కామెడీ టైమింగ్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుండట చిత్రబృందం భావిస్తోంది.

## టాలీవుడ్‌లో 'లాలో' రీమేక్.. శ్రీకృష్ణుడిగా విజయ్ దేవరకొండ?






గుజరాతీలో సంచలన విజయం సాధించి బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించిన 'లాలో – కృష్ణ సదా సహాయతే' సినిమా తెలుగు రీమేక్‌కు సంబంధించిన వార్తలు టాలీవుడ్‌లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి రోజుకో కొత్త పేరు తెరపైకి వస్తుండటంతో సినిమాపై అంచనాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. అంకిత్ సకియా దర్శకత్వంలో రూపొందిన ఈ డివోషనల్-డ్రామా చిత్రం గుజరాతీలో రూ. 100 కోట్లకు పైగా వసూలు చేయగా, ఈ సినిమా తెలుగు రీమేక్ హక్కులను ప్రముఖ నిర్మాత దిల్ రాజు దక్కించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి.